నిమజ్జన కొలనులను వినియోగించుకోండి


వినాయకుడి నిమజ్జన కొలనును పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కొలనులను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సచివాలయనగర్‌లో ఏర్పాటు చేసిన కొలనును కార్పొరేటర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు తమ ఇళ్లలో ప్రతిష్ఠించుకున్న మూడు అడుగుల ఎత్తు విగ్రహాలను ప్రభుత్వ కొలనులో నిమజ్జనం చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో డీఈ దామోదర్ రావు, ఏఈ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న చెన్నోజు శ్రీనివాసులు, బీసీ సంఘం నేతలు

మద్యం టెండర్ల పాలసీని పునఃసమీక్షించాలి

చంపాపేట, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్ల పాలసీని పునఃసమీక్షించాలని కార్పొరేట్ విద్య నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, పలువురు బీసీ సంఘం నేతలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా గత పాలకులు రూపొందించిన మద్యం టెండర్ల పాలసీ జీవోను పునఃసమీక్షించి బీసీ రిజర్వేషన్లు 29 శాతం ఏబీసీడీఈ గ్రూపుల అన్ని కులాలకు న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి.వెంకటేశ్వర్లు, యోగేష్‌యాదవ్, వలిజాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


రమేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం: సుధీర్ రెడ్డి

చంపాపేట, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరుతో పేదలకు వరమని, వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని నందనవనంకు చెందిన రమేష్ కొన్ని నెలలుగా కీళ్లనొప్పులతో అనారోగ్యానికి గురయ్యారు. వారు ఎమ్మెల్యేని ఆశ్రయించి సాయం చేయాలని కోరగా, రమేష్ ఆపరేషన్ కోసం సీఎం ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. దీంతో మంజూరైన 2లక్షల ఎల్ఓసీని మంగళవారం రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.


షీల్డ్‌తో బాటసింగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కబడ్డీలో సత్తా చాటిన విద్యార్థులు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కబడ్డీ టోర్నమెంట్‌లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం ప్రభుత్వ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. అండర్-16 బాలుర విభాగంలో జిల్లా స్థాయిలో సత్తా చాటి ఫైనల్‌లో మొదటి స్థానంలో నిలిచారని స్కూల్ ఇన్‌చార్జీ హెచ్ఎం దాసరి ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కబడ్డీ జట్టు సభ్యులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి, సభ్యులు శ్రీను, నందుగౌడ్, రోహిత్‌తో పాటు హెచ్ఎం వాణిశ్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.


సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పోషణ వారోత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

పిల్లలకు చిన్ననాటి నుంచే పోషకాహారం ఇవ్వాలి

వనస్థలిపురం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చిన్నతనం నుంచే పోషకాహారం అందించాలని యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగాం జిల్లా కో ఆర్డినేటర్ రజినీకాంత్ అన్నారు. మంగళవారం బీఎన్ రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ, డిపార్ట్‌మెంట్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగాం నిర్వహించి విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ప్రోగాం జిల్లా కోఆర్డినేటర్ రజినీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే బలమైన పోషకాహారాన్ని అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. మితిమీరిన చిరుతిండ్లు, జంక్‌ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


యాంటీ రేబిస్ టీకా శిబిరంలో కుక్కలకు టీకాలను వేస్తున్న వెటర్నరీ డాక్టర్

పెద్దఅంబర్‌పేట్‌లో యాంటీ రేబిస్ టీకా శిబిరం

338 కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రేబిస్ ఫ్రీ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దఅంబర్‌పేట్‌లోని అంబేద్కర్ భవనంలో హైదరాబాద్ బ్లూ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యాంటీ రేబిస్ టీకా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ పెంపుడు కుక్కలను శిబిరం వద్దకు తీసుకువచ్చి రేబిస్ టీకాలను వేయించారు. అదే విధంగా పట్టణ పరిధిలోని వీధుల్లో తిరిగే కుక్కలను సైతం పట్టుకుని టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, వెటర్నిటీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శాంతిబాబు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, బ్లూ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపయ్యా.. పూజలందుకో

ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు
పోటాపోటీగా వినాయక స్వామి లడ్డూల వేలం
ఊపందుకున్న నిమజ్జనోత్సవాలు


చంపాపేట: హనుమాన్ ఆలయంలో లడ్డూ గ్రహీతలు రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలతో ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈవో లావణ్య, ధర్మకర్తలు


సూర్యవంశీ గార్డెన్ సిటీ కాలనీలో వినాయక మండపం వద్ద కుంకుమార్చనలో కాలనీ మహిళలు


ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, నిరంజన్ యాదవ్


బీఎన్ రెడ్డినగర్‌లో గణనాథుని లడ్డూను రూ.71వేలకు దక్కించుకున్న బొమ్మిడి సంజనా రెడ్డి


బాలాపూర్ లంబోదరుడిని దర్శించుకున్న బండ్రు శోభారాణి, కాల్వ సుజాత, భవానీరెడ్డి, పారిజాతారెడ్డి


గడ్డిఅన్నారంలో బ్రహ్మచారితో కలిసి ప్రత్యేక పూజలు చేస్తున్న గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్


శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ బుద్దోలు అశోక్ కుమార్ గౌడ్


సిరినగర్ కాలనీలో ఎల్‌బీనగర్ ఎస్‌హెచ్ఓ వినోద్‌కుమార్ డీఐ నాగార్జునరెడ్డి ఎస్ఐలు


హయత్‌నగర్ రాఘవేంద్రనగర్ కాలనీ గణేషుడి దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి


సైదాబాద్ కాలనీ లక్ష్మీ టవర్స్‌లో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు


త్రివేణి నగర్ గణనాథుడిని దర్శించుకున్న ఏసీపీ వెంకట్‌రెడ్డికి భగవద్గీతను అందజేస్తున్న నిర్వాహకుడు


రెడ్డిబస్తీ మహిళా సంఘం లంబోదరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న నిర్వాహకులు


అల్మాస్‌గూడలో వినాయకుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,శ్రీరాములుయాదవ్


గడ్డిఅన్నారంలో భారీ గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న డీసీపీ చైతన్యకుమార్, అడిషనల్ డీసీపీ శ్రీకాంత్


శ్రద్ధానంద్ మార్కెట్ అసోసియేషన్ వినాయకుడిని దర్శించుకున్న బద్దం సమరసింహారెడ్డి


స్నేహపురి కాలనీలో భక్తులకు పదార్థాలు వడ్డిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి


మన్సూరాబాద్‌లో గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న కుర్రె సత్యనారాయణ, రవికిరణ్ తదితరులు


నాగోల్‌లో గణనాథుడిని దర్శించుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తాను సన్మానిస్తున్న నిర్వాహకులు


ఆటోనగర్‌లో జక్కిడి రఘువీర్‌రెడ్డితో కలిసి అన్నదానం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

మినీ ట్యాంక్‌బండ్‌పై సౌకర్యాలు కల్పించాలి : ఎంపీ ఈటల

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): నిమజ్జనం సందర్భంగా సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డితో కలిసి సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు నీటిలో పూర్తిగా మునిగేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి, నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మురుగు నీరు సరూర్‌నగర్ చెరువులోకి రాకుండా, మళ్లింపుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ ఉప కమిషనర్ శ్రీనివాస్, ఏఈ మల్లికార్జున్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్


శానిటేషన్ సిబ్బందిని పెంచాలని జోనల్ కమిషనర్‌ను కోరుతున్న కార్పొరేటర్లు

వెంటనే చర్యలు: జోనల్ కమిషనర్

నిమజ్జనంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తూర్పు జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ అన్నారు. సరూర్‌నగర్ చెరువుకట్టపై ఏర్పాట్లు సక్రమంగా లేవని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆరోపించిన నేపథ్యంలో మంగళవారం ఆయన కార్పొరేటర్‌లతో కలిసి చెరువు కట్టపై పనులను పరిశీలించారు. కార్పొరేటర్‌లు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై చర్యలు చేపడతామన్నారు. కట్టపై శానిటేషన్ సిబ్బందిని పెంచడం, మూత్రశాలలు, మంచినీటి సదుపాయాలు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

రాంచందర్‌రావును కలిసిన బీజేపీ నేతలు

హయత్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పార్టీ కార్యక్రమాలపై యాదాద్రి భువనగిరి జిల్లా గుండ్రాంపల్లికి వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావును మంగళవారం పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్ద స్థానిక బీజేపీ నేతలు కలిశారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు బచ్చిగళ్ల రమేష్, రమేష్, అంజయ్య, శ్రీశైలం, ప్రకాష్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్‌రెడ్డి

చంపాపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ తెలంగాణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మంచిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనిరెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు, గజ్జెల జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు మలక్‌పేట ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

సైదాబాద్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): వివిధ కేసులలో పట్టుబడిన కారు(టాటా ఇండికా). బైక్‌ను వేలం వేయనున్నట్లు మలక్‌పేట ఎక్సైజ్ నరేందర్ తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు మలక్‌పేట ఎక్సైజ్ స్టేషన్ అవరణలో వేలం పాటు ఉంటుందన్నారు. అసక్తి ఉన్నవారు తమ ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీతో పాటు నగదు లేదా డీడీ రూపంలో ముందుగా జమ చేసి పాల్గొనాలని పేర్కొన్నారు.

సీలింగ్ పట్టా రైతులకు న్యాయం చేయాలి

సీపీఎం రాష్ట్ర నాయకుడు జంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామం లో సీలింగ్ పట్టా రైతులు మంగళవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. సీలింగ్ పట్టా రైతుల వివరాలను ఆన్‌లైన్ చేసి పట్టాదార్ పాస్‌బుక్‌లను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనాజ్‌పూర్ భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్ష కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర నాయకుడు జంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజ్‌పూర్ సర్వ నంబర్ 274, 75, 76,77, 78, 281లో 35 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం 125 మంది రైతులకు 125 ఎకరాల సీలింగ్ పట్టాలను ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఆ భూములను రైతుల నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రైతులను కన్నీళ్ల పెట్టించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం అధికారంలో లేవని ఆయన మండిపడ్డారు. వెంటనే సీలింగ్ పట్టా రైతుల వివరాలను ఆన్‌లైన్ చేసి వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఎర్ర జెండా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల జంగయ్య, బాలరాజు, మహేష్, బిక్షపతి, రవి, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.


అనాజ్‌పూర్‌లో రిలే నిరహార దీక్షలో కూర్చున్న సీలింగ్ పట్టా రైతులు

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం హౌసింగ్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సీపీఐ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్‌నాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన కాలనీ వాసులతో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల నుంచి చివరి బస్‌స్టాప్ వరకు డ్రైనేజీ మురుగు రోడ్లపై పారుతుందన్నారు. దీంతో రోడ్డు పాకురుపట్టి పాదచారులు నడవలేని దుస్థితికి చేరిందన్నారు. కొత్త భూగర్భ డ్రైనేజీ లైను వేసి శాశ్వత పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.


సంచార చేపల విక్రయ వాహనానికి పూజ చేసి లబ్ధిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇందిర మహిళా శక్తి పథకంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన పోలమోని సుగుణసుదర్శన్‌కు సంచార చేపల విక్రయ వాహనం మంజూరయింది. మంగళవారం ఆ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించి న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాడని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిషలు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకంతో గ్రామాలోని పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ఉద్యానవనం పనులకు శంకుస్థాపన

చంపాపేట, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని సాయి తిరుమల ఎన్‌క్లేవ్ కాలనీలో మంగళవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సుజాతానాయక్ ఉద్యానవనం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఉద్యానవనం అభివృద్ధి పనుల కోసం అర్బన్ బయోడైవర్సిటీ నిధులు రూ.17లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

వైఎస్‌కు కాంగ్రెస్ నేతల నివాళి


ఎల్బీనగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జూకూరి చైతన్యరాజు తదితరులు


కామినేని చౌరస్తా వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ, బాలాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.


వైఎస్‌కు నివాళులర్పిస్తున్న పారిజాతారెడ్డి


హస్తినాపురం చౌరస్తాలో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న దెండి శశిధర్‌రెడ్డి

ఎల్బీనగర్‌లో..

మన్సూరాబాద్: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు ప్రజా సంక్షేమంలో చిరస్మరణీయమని టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్ కామినేని చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి జేపీఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తుర్కయంజాల్‌లో

హయత్‌నగర్: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగ మ్మ శివకుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

డీఆర్‌డీఎల్ కాలనీ చౌరస్తాలో..

చంపాపేట: హస్తినాపురం డివిజన్ లోని డీఆర్‌డీఎల్ కాలనీ చౌరస్తాలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెండి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కొత్తపేటలో..

కొత్తపేట: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్ అధ్వర్యంలో కొత్తపేట వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.